# కేరింత

-బత్తుల వెంకట దుర్గాప్రసాదరావు

"ఈ టిక్కెట్లు ఏ ఇక్కట్లుకో" అన్నారు మావారు.

"చాల్లెండి. మీరు, మీ చోద్యం" అన్నాను నేను.

"అది కాదే, వారు మనకు టిక్కట్లు ఇవ్వడమేమిటి, మనను సినిమాకు వెళ్ళమనడమేమిటి" అన్నారు మావారు వంకర్లుపోతూ.

"చెప్పాగా. వారు వెళ్ళాలని తెచ్చుకున్నారట. కానీ సావిత్రికి ఒంట్లో నలతగా ఉందట. అందుకే వాళ్ళు వెళ్ళలేక మనకు ఇచ్చేరు" చెప్పాను నేను విసుగ్గా.

అప్పుడే కుక్కరు మూడో విజిల్ వేసింది. నేను వంట గది వైపు కదిలాను. సావిత్రిది మా పక్క ఇల్లే. కాపురానికి వచ్చి నాలుగు నెలలు అయినా, ఆమెలో కూడా చాలా కలుపుగోలుతనం ఉండడంతో నాతో బాగా కలిసిపోయింది.

నా ఇద్దరు పిల్లలు కూడా సావిత్రి చెంతన హుషారుగా ఉంటుంటారు. ఆమెకు పిల్లలంటే ప్రీతి. అందుకే నా పిల్లల్ని ఇట్టే చేరిక చేసుకుంది. పిల్లలు సెలవులకు మా కన్నవారింటికి వెళ్ళారు ఈ మధ్యనే. వాళ్ళు లేక ఇల్లు బోసిపోయిన మాట వాస్తవమైనా, సావిత్రి కూడా బోసిపోయింది. నాకు జాలి అనిపించింది.

నా వెనుకే వంట గదిలోకి వచ్చిన మా వారు, "వాళ్ళ ఇంటిలో అంత మంది ఉన్నారు గదా. టిక్కెట్లు వాళ్ళకు ఇవ్వవచ్చు కదా" అని మళ్ళీ అన్నారు సోదగా.

"అయ్యో ఎన్నిమార్లు చెప్పాలి. ఆఁ, వాళ్ళింటిలో ఒకరా ఇద్దరా, మీకు తెలియందా? వాళ్ళది ఇల్లా, చిన్న హాస్టల్ లాంటిది కదూ. వాళ్ళలో ఏ ఇద్దరికైనా టిక్కెట్లు ఇస్తే మిగతా వారు గోల చేయరా. నిత్యం ఆ ఇంటి భాగోతం మనం చూస్తుందే కదా" అన్నాను చిరాకుగా.

మా వారు ఏమనుకున్నారో ఏమో, వెంటనే వంట గదిలోనించి వెళ్ళిపోయారు.

సావిత్రి ఆ ఇంటికి మొదటి కోడలు. ఆమెతో పాటు ఆ రెండు గదుల ఇంటిలో ఆమె అత్తమామలు, ఆమె భర్త, పెళ్ళి కావలసిన ఇద్దరు మరుదులు, భర్త చనిపోతే ఇద్దరు పిల్లలతో కన్నవారింటికి వచ్చి ఉంటున్న "ఈ మధ్య ఊర్లో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయిగా. అందుకే, ఆమెను ఉండమన్నాను" చెప్పాను.

ఆయన, "బీరువా తాళాలైనా..' అని అంటుండగా;

నేను ఒక్కమారుగా కసురుకోవడంతో ఆయన గుప్పున కామ్ ఐపోయారు.

అది మొదలు ఆయన అనీజీగానే మూవ్ అవుతున్నారు.

సినిమా మొదలైంది.

కొంతసేపు తర్వాత,

"కడుపు గుర్రు మంటుంది. బయటకు వెళ్ళి వస్తాను" అన్నారు మావారు.

## మధ్యాహ్నం

మధ్యాహ్నం / కాలం కొలతలో సగం
కాల పరువాల జవసత్వం / అచ్చమైన
అపురూపమైన / ఆవేశపూరితమైన
నిండు యవ్వన దర్పానికి సంకేతం.
అప్పుడప్పుడే ముక్కుపచ్చలారని
బాల్యావస్థ నుండి బయటపడి
మొలక మీసాలతో
పరువపు మొలక దశను దాటి
గుబురు మీసాల దశకు
పరువాల నిండుదనాల ప్రదర్శనకు నిదర్శనం
దూకుడుకు ప్రతిఫలంగా
బొటన వ్రేలికి తట్టు తాకించుకొని
రక్తాన్ని పోగొట్టుకోవడం
బొక్క బోర్లాపడి
మోకాలి చిప్పలు పగులగొట్టుకోవడం
అడ్డదారుల్లో పడిన యవ్వనానికి
ఎదురు దెబ్బలు తినిపించుకోవడం
దుర్నిరీక్ష్య మార్తాండునిలా
కార్యసాధనకు / ఆశయ సాధనకు
దూసుకుపోయే తెగువను నేర్పుతుంది.
ఎప్పటికీ ఆవేశం ఒక్కటే
ఆలంబనగా ఉండి నడిపిస్తుందనే
అభిజ్ఞానంతో
పయనించడాన్ని నేర్పేదే మధ్యాహ్నం

-వల్లభాపురం జనార్దన

"ఎక్కడకి" అడిగాను విసురుగా.

"ఇక్కడే, థియేటర్‌లోని టాయిలెట్‌కు" చెప్పారు ఆయన. వెంటనే బయటకు నడిచారు.

కొంతసేపు గడిచిన పిమ్మట, ఆయన ఇంకా రాక పోవడంతో నేను సినిమా వైపు దృష్టి నిలపలేకపోతు న్నాను. ఆయనకై చూస్తున్నాను.

## ఒంటరి చెట్టు

ఎవరూ లేని ఒంటరితనం
కూటి కోసం... తోడు కోసం
జనం మధ్యలో ఒంటరితనం
ఒంటరి చెట్టుకైనా
పక్షుల తోడు
నాకు నల్లని చీకటి తోడు
చీకటి చాటు వికృతాలను చూసి భరిస్తూ
కళ్ళు తెరిస్తే
తెల్లవారుతుందన్న భయం
ఎండకు ఎండి... వానకు తడిసీ
పనికిరాని స్తంభంలా!...
నిండి జనప్రవాహంలా
ఒంటరితనం
అమ్మా-నాన్నా లేరన్న బాధ
జీవితం నేర్పిన తప్పుడు పాఠాలు నేర్చుకుని
నడిరోడ్డే పాఠశాల
ఆకలే... అమ్మ
మహానగరంలో ఓ మూల
ఓ ఒంటరి చెట్టు
నాకు తోడుగా
నేనున్నానంటూ...
నా కథలు వింటూ!...
మా అమ్మా-నాన్నా
నీకు తెలుసా?... అంటూ
నేనడిగిన ప్రతిసారీ
ఆ ఒంటరి చెట్టు!...
నా బాబూ!... అంటూ
నా కేసి చూసి...
కన్నీటి పూలను
జలజలా రాలుస్తుంటుంది!

-కాళహస్తి వెంకటశేషగిరిరావు

టైంగడుస్తున్నకొద్దీ నాలో ఇబ్బంది చిక్కబడుతోంది.

సుమారు అరగంట తర్వాత ఆయన వచ్చారు.

"ఇంతసేపా" అనేశాను.

ఆయన ఏమీ అనలేదు వెంటనే. తర్వాత, "ఇంటికి వెళ్ళాను" చెప్పారు.

నేను తెల్లబోయాను. తేరుకుంటూ అడిగాను: "ఎందుకు?"

"సావిత్రి ఇంటి మందంతా మన టివి, లైట్లు, ఫాన్లు వేసేసుకొని మన ఇంటిని ఎంతగా చిందరవం దర చేసేస్తున్నారో అని. పైగా బీరువా తాళాలు గురించి నువ్వు ఏమీ చెప్పలేదాయే" చెప్పారు ఆయన.

"అలాంటిదేమైనా ఉందా" అడిగాను విసురుగానే.

"ఉహు, వీధి తలుపు లోపల గడియపెట్టి ఉంది. లోపలి నుంచి ఏవో గుసగుసలు వినిపిస్తే, సందు వైపు వెళ్ళి కిటికీ సందు లోనించి లోనికి చూశాను" నెమ్మదిగా చెప్పుతున్నారు ఆయన.

నేను చిఱ్ఱుగా కదిలాను.

"లోపల.. ఆ సావిత్రి, ఆమె ఆయన.. బెడ్ లైట్ కాంతిలో... ఛ..." మెల్లిగా చెప్పుతున్నారు మావారు.

"చాల్లే ఊరుకోండి" అనేశాను. తర్వాత, "నేనే వాళ్ళకు ఆ అవకాశం కల్పించాను" చెప్పాను నెమ్మదిగా.

"నువ్వా! ఎందుకు?" అడిగారు ఆయన.

"కొత్త దంపతులు... ఇరుకు ఇల్లు.. వాళ్ళ ఇబ్బంది గుర్తించాను.." నెమ్మదిగా చెబుతున్నాను.

"టిక్కెట్లు" టక్కున అడ్డుపడ్డారు ఆయన.

"నేనే తెప్పించుకున్నాను. మీతో వేగలేను కనుకనే ముందే ఇవేమీ చెప్పలేకపోయాను" చెప్పాను లోగొం తుతో.

తర్వాత మేము మరేమీ మాట్లాడుకోలేకపోయాం.

సినిమా ఐపోయింది.

ఆయన దార్లో అన్నారు: "హోటల్‌లో డిన్నరు చేద్దాం"

"నేను వండేశాను" చెప్పాను.

"పోనీ" అన్నారు. వెంటనే, "నీ టిక్కెట్లు మరి కాస్తా ముచ్చట్లు వారికి అందివ్వనీ" అంటూ, "నీ మది ఇరుకు కాదుస్మీ" అన్నారు మావారు.

నేను ఉలిక్కిపడినా, వెంటనే చిన్నగా కేరింత వేసేశా.

మావారు స్టార్ హోటల్ ముందు స్కూటర్ ఆపారు. ■